# ప్రజాజ్యోతి ఆదిలాబాద్

మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

బుధవారం | 26 | మార్చి | 2025 | పేజీలు: 5


## ముగిసిన తై బజార్ వేలం

మందమర్రి, మార్చి 25 (ప్రజాజ్యోతి): మందమర్రి 2025-26 సంవత్సరమునకు సంబంధించి పట్టణ మున్సిపల్ కార్యాలయంలో తై బజార్ బహిరంగ వేలము మంగళవారం నిర్వహించారు. వేలం పాటలో కనుకుంట్ల సుదర్శన్, ఆడెపు వేణు, మద్దెల సంజీవ్, మద్ది వేణుగోపాల్, మహమ్మద్ ముస్తఫా, రాకం సంతోష్, దుద్దెల తిరుపతిలు పాల్గొనగా కనుకుంట్ల సుదర్శన్ తై బజార్ సొంతం చేసుకున్నారు.



## నార్నూర్ మండలంలో పర్యటించిన

# కేంద్ర నీతి అయోగ్ బృందం

### గిరిజన పిల్లలకు అందుతున్న విద్యా, సౌకర్యాలపై అధ్యయనం



**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 25, (ప్రజా జ్యోతి)** పీఎం ఆవార్డ్స్-2024 కోసం దేశ వ్యాప్తంగా 426 ఆస్పిరేష నల్ బ్లాక్‌లో టాప్-30లో ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ ఎం పికైన సందర్భంగా మంగళ వారం కేంద్ర బృందం నార్నూర్ మండలంలో పర్యటించింది. మండలంలోని జామడ , గుం జాల, నార్నూర్ లోని ఎంపిడి ఓ కార్యాలయం, నాగల్ కొండ లలో ఈ బృందం సభ్యులు ప ర్యటించారు.నీతి ఆయోగ్ కేం ద్ర బృందం నార్నూర్ పర్యటనలో భాగంగా మంగళవారం డైరెక్టర్ మృత్యుంజయ ఝా, శుభోద్ కుమార్ డిప్యూటి సెక్రె టరీలను స్థానిక పేన్ గంగా గెస్ట్ హౌస్ లో మర్యాద పూర్వ కంగా కలసి పూల మొక్కను, జ్ఞాపికను జిల్లా కలెక్టర్ రాజర్షి షా అందజేశారు. జామడ అం గన్వాడి కేంద్రాన్ని బృందం సం దర్శించి చిన్నారులకు అంది స్తున్న పౌష్టికాహారం, శ్యామ్ మామ్ పిల్లల వివరాల పై ఆరా తీసి, సీమంతం కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం ఆశ్ర మ ఉన్నత పాఠశాల జామడ ని నీతి ఆయోగ్ కేంద్ర బృందం సందర్శించింది. ఈ కార్యక్రమం లో పాఠశాల నిర్వాహణ గు రించి పాఠశాల సిబ్బంది పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. పాఠశాలలో క ల్పిస్తున్నటువంటి సౌకర్యాలు, వసతుల గురించి, అందిస్తున్న నాణ్యమైన విద్య పాఠశాలలో ఉన్నటువంటి కంప్యూటర్ ల్యా బ్ నిర్వహణ,డిజిటల్ క్లాసెస్ బోధన గూర్చి వివరించారు. ప దవ తరగతి విద్యార్థుల 100% ఫలితాల కొరకు చేపడుతున్న “మిషన్ లక్ష్యం” ప్రణాళిక గు రించి వివరించారు. గిరిజన బా లికలలో రక్తహీనత తో బాధ పడుతున్నారని, ఈ విషయం ను గ్రహించి ప్రాజెక్టు అధికారి ఐటిడిఏ ఉట్నూర్ ఖుష్బూ గుప్త ప్రారంభించిన గిరిజన పోషణ్ మిత్ర కార్యక్రమం గు రించి, అదేవిధంగా విద్యార్థు లకు వారానికి రెండు సార్లు ఇ ప్పపువ్వు లడ్డు, విటమిన్ సి, ఫోలిక్ యాసిడ్, ఐరన్ మాత్ర లు అందిస్తున్న విషయాలను సవివరంగా చెప్పారు. ఎక్స్ పోజర్ విజిట్ లో భాగంగా భా రతీయ అంతరిక్ష పరిశోధన ..మిగతా 2లో

## తెలంగాణలో ఏప్రిల్ 1 నుండి

# సన్న బియ్యం?

### కసరత్తు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం



ఆదిలాబాద్ బ్యూరో మార్చి 25, (ప్రజాజ్యోతి) గత ఎన్నికల ముందు తెలంగా ణ రాష్ట్రంలో అధికారంలోకి వస్తే రేషన్ షాపుల ద్వారా పే దలకు సన్నబియ్యం అందజే స్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. అధికారంలోకి వచ్చి న అనంతరం ఇప్పుడా, అప్పుడా అని ఊరిస్తూ వస్తున్న సన్న బియ్యం సరఫరా వచ్చే ఉగాది నుంచి పేదలకు అందించేందు కు సన్నహాలు చేస్తున్నట్టు తెలుస్తోంది. లాంచనంగా తెలుగు ప్రజల కొత్త సంవత్సరం ఉగాది నాడు ప్రారంభించి ఏప్రిల్ ఒక టి నుంచి ..మిగతా 2లో

## దేవాలయాల భూములను

# పరిరక్షించండి

### వందల ఎకరాల భూములు కబ్జాలకు గురయ్యాయి

### శాసనసభలో ఎమ్మెల్యే పవార్ రామరావు పటేల్



ఆదిలాబాద్ బ్యూరో మార్చి 25, (ప్రజా జ్యోతి) రాష్ట్రంలో దేవాలయాలకు సంబంధించిన భూములు కబ్జా కోరల్లో చిక్కుకున్నాయని, కొందరు రియల్టర్లు వందలాది ఎకరాల భూములను ప్లాట్లు గా మార్చేశారని, ప్రభుత్వం వీటి విషయంలో చొరవ చూపాలని ..మిగతా 2లో

## తెలంగాణలో ఏప్రిల్ 1 నుండి
# సన్న బియ్యం?

**మొదటి పేజీ తరువాయి...**

పేదలకు ఈ సన్న బి య్యం అందించేందుకు ప్రభు త్వం కసరత్తు ప్రారంభించిన ట్లు తెలుస్తోంది. తెలంగాణ రాష్ట్రంలోని రేషన్ కార్డుదారు లకు ఏప్రిల్ 1వ తేదీ నుంచి సన్నబియ్యం పంపిణీ చేయా లని రేవంత్ సర్కార్ నిర్ణయిం చింది. ఈ పథకాన్ని సీఎం రే వంత్ రెడ్డి ఉగాది పండుగ రో జున సూర్యాపేట జిల్లా హుజూ ర్ నగర్‌లో లాంఛనంగా ప్రారం భించనున్నట్లు సమాచారం. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకం గా భావిస్తున్న సన్నబియ్యం పంపిణీకి పకడ్బందీ ఏర్పాట్లు చేస్తోంది. కాంగ్రెస్ పార్టీ అధికా రంలోకి వచ్చాక ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా సన్నబియ్యం పంపిణీ చేస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చిన విషయం విదిత మే. అందుకు అనుగుణంగా రేషన్ కార్డుదారులకు సన్న బి య్యం పంపిణీకి సన్నాహాలు చేస్తోంది. ఇందులో భాగంగా పౌర సరఫరాల శా ఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,సొంత నియోజకవర్గ మైన హుజూర్ నగర్‌లో ఈ పథకాన్ని ప్రారం భించేందుకు ఏర్పాట్లు చేస్తు న్నట్లు తెలుస్తోంది.సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్‌లో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈ సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించ నున్న ట్లు పార్టీ వార్గాల ద్వారా తెలి సింది. ఈ నెల 30న ఉగాది పర్వదినం సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆహ్వానం మేరకు సూర్యా పేట జిల్లా హు జూర్ నగర్‌కు సీఎం రేవంత్ వెల్లనున్నారు. రాష్ట్రంలో పేద లకు సన్న బియ్యం పంపిణీ చేసేందుకు ఏడాదికి 24 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం కావా లి. ఈ స్థాయిలో బియ్యం కా వాలంటే 36 లక్షలమెట్రిక్ ట న్నుల ధాన్యం అవసరం. ఏడా దిలో రెండు సీజన్ లలో సేక రించే సన్న ధాన్యాన్ని బియ్యం గా మార్చి ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా పేదలకు పంపిణీ చేసే లా ప్రభుత్వం ఒక ప్రణాళిక రూపొందించింది. ప్రస్తుతం రాష్ట్రంలో 89.95 లక్షల రేషన్ కార్డులుండగా. 2.81 కోట్ల మం ది లబ్ధిదారులున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా రేషన్ కార్డు ల పంపిణీ ప్రారంభించిన నేప థ్యంలో ఈ సంఖ్య పెరిగే అవ కాశముంది.

# దేవాలయాల భూములను పరిరక్షించండి

**మొదటి పేజీ తరువాయి...**

ముధోల్ ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ అన్నారు. శాసనసభలో ఆయన దేవాల యాల భూముల అంశంపై మా ట్లాడారు. స్వయంభు హను మాన్ టెంపుల్ బాలాపూర్ లో 30 ఎకరాల భూమిని కబ్జా చే సి ప్లాట్లుగా మార్చేశారన్నారు. శాలిబండలో జగన్నాథ స్వామి టెంపుల్, మామిడిపల్లిలో వెం కటేశ్వర స్వామి టెంపుల్ కు సంబంధించిన 33 ఎకరాల భూమి కబ్జా చేశారన్నారు. కాళికామాత టెంపుల్ ఎనిమి ద ఎకరాలు, అదిలాబాద్ లో వెంకటేశ్వర స్వామి, గోపాల కృష్ణ మందిరానికి సంబంధిం చిన 250 ఎకరాల భూమి క బ్జా అయిందని, శ్రీ రామచంద్ర స్వామి ఆలయ భూములు వెయ్యి ఎకరాలు కబ్జా కోరల్లో చిక్కుకున్నాయన్నారు. బోధ న్ లో మారుతి టెంపుల్, శ్రీ రామ స్వామి టెంపుల్, మహ బూ బాబాద్ లో మహా గాయత్రి మందిర భూములు కబ్జా చేశా రన్నారు. ఆలయ భూముల పరిరక్షణ పట్ల ప్రభుత్వాలు దృష్టి పెట్టడం లేదన్నారు. ఇక నైనా కోట్లాది రూపాయల విలు వైన దేవాలయాల భూముల ను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.

### బాసరలో ఆలయపుణ: నిర్మా ణం చేపట్టండి

దక్షిణ భారతదేశంలోనే ప్రసిద్ధి గాంచిన శ్రీ సరస్వతి దేవి బాస ర అమ్మవారి క్షేత్రంలో వెనక్కి మళ్లించిన నిధులు 48 కోట్లు ఇచ్చి తక్షణం ఆలయ పునర్ని ర్మాణ పనులు ప్రారంభించా లని ఎమ్మెల్యే మరోమారు శాసనసభలో కోరారు. దేశం లో నే ప్రసిద్ధిగాంచిన జ్ఞాన సరస్వ తి ఆలయ అభివృద్ధి పట్ల ఇం త నిర్లక్ష్యం ఎందుకు అన్నారు. త్వరలో గోదావరి పుష్కరాలు రానున్నాయని, ఆలయ అభి వృద్ధిపై దృష్టి సారించాలని సూ చించారు. ఈసారి బడ్జెట్ లో బాసర అమ్మవారి సన్నిధిలో గోదావరమ్మకు ప్రతినిత్యం హారతి చేస్తామని ప్రకటించ డం సరికాదన్నారు. ఎన్నో సం వత్సరాలుగా ఆలయం ద్వారా ప్రతివారం గంగా హారతి చేప డుతున్నారని, అదే విధంగా వే ద భారతి విద్యాపీఠం ద్వారా గ త కొన్ని సంవత్సరాలుగా ని త్యహారతి కొనసాగుతుందని గుర్తు చేశారు.

## నార్నూర్ మండలంలో పర్యటించిన
# కేంద్ర నీతి అయోగ్ బృందం

**మొదటి పేజీ తరువాయి...**

కేం ద్ర సందర్శన దృశ్య మాధ్యమా లను చూపిస్తూ కార్యక్రమం ఉ ద్దేశాన్ని వివరించారు. ఆంగ్ల భా ష నైపుణ్యాభివృద్ధి కొరకు చేప ట్టినటు వంటి యంగ్ పోరితెర్స్ క్లబ్ నిర్వహణ గురించి వివరిం చారు. అందులో భాగంగా ఏడ వ తరగతి అమ్మాయి మడావి తబితను యంగ్ ఒరేటర్స్ గు రించి తన మాటల్లో చెప్పమ న్నారు. విద్యార్థిని చాలా చక్క గా చెప్పడంతో షాలువాతో స న్మానించి అభినందించారు. పాఠశాలలో ఉన్నటు వంటి సౌ కర్యాలను తెలుసుకుంటూ పా ఠశాల మొత్తము తిరిగి ప్రతి గ ది పరిశీలించారు. పాఠశాల ని ర్వహణపై సంతృప్తి వ్యక్తం చే శారు.





## 27 నుంచి ఉమ్మడి ఆదిలాబాదు జిల్లాలో ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ పర్యటన

### దళిత బహుజన ఫ్రంట్ జాతీ య కార్యదర్శి పి. శంకర్

**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 25, (ప్రజా జ్యోతి)** ఈ నెల 27,28,29 తేదీలలో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, కమిషన్ చై ర్మన్ బక్కి వెంకటయ్య బృందం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పర్యటించిన ఉన్నట్లు దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి టు శంకర్ తెలిపారు. ఈ పర్యటనను స ద్వి నియోగం చేసుకొవాలని కోరారు. మంగళవారం అదిలా బాద్ లో ఆయన విలేఖరుల తో మాట్లాడుతూ ఈ నెల 27 న ఉదయం పది గంటలకు గుడిహత్నూరలో అంబేద్కర్, కొమరభీమ్ విగ్రహాలకు పూల మాలలు వెసి నివాళులు అర్పి స్తారని, అనంతరం అత్యాచా రానికి గురైన దళిత మైనర్ బా లిక కుటుంబాన్ని పరామర్శిస్తా రని తెలిపారు. ఆ తర్వాత అదిలాబాద్ జిల్లా కలెక్టరెట్ లో ఎస్సి, ఎస్టీ అత్యాచారాలు, భూమి సమస్యల పై జిల్లా ఉ న్నతాధికారులతో సమీక్ష చెసి దళిత, గిరిజన, అదువాసి సం ఘాల నుండి వినతిపత్రాలు స్వీకరిస్తారని తెలిపారు. డిసిసి బ్యాంకులో రూల్ ఆఫ్ రిజర్వే షన్ అమలు పై చర్చిస్తారని వి వరించారు. అనంతరంపట్టణం లోని కోమరంభీమ్ కాలనీ లో ఇళ్ళ స్థలాల కొసం పోరాట చే స్తున్న అదివాసిలను కలుస్తార ని వివరించారు. రాత్రి గుడి హ త్నూర్ మండలం చిన్న మల్కా పూర్ గ్రామంలో గిరిజనుల సం స్కృత కళారూపాలను తిలకి స్తారని చెప్పారు. 28 న ఉద యం 11 గంటలకు అసిఫాబా ద్ కలెక్టరెట్ లో, మధ్యాహ్నం మంచిర్యాల కలెక్టరెట్ లలో అ ట్రాసిటి, భూమి సమస్యల పై సమీక్షించి బాధితుల నుండి వి నతిపత్రాలను స్వీక రిస్తారని వివరించారు. 29 న ఉదయం సింగరేణి ఉద్యోగులతో ప్రత్యే కంగా సమావేశమౌతారని శంక ర్ వివరించారు. ఎస్సీ ఎస్టీ క మిషన్ బృందం పర్యటనను దళిత, గిరిజన సంఘాలు స ద్వి నియోగం చెసుకొవాలని కొ రారు. ఈ సమావేశం లో ఆది వాసి నేత పెందూర్ లక్ష్మణ్ రా వు, డి బి ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన, డి బి ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చుంచు రాజేంద ర్, బ్యాగరి వేణు పాల్గొన్నారు.

# అన్యాయం జరుగుతుంది

### ఎంపి గడ్డం వంశీకృష్ణ



**మందమర్రి, మార్చి 25 (ప్రజా జ్యోతి):** మందమర్రి పార్లమెంట్ సమా వేశాల్లో పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ మంగళవారం పలు అంశాలపై ప్రశ్నలు అడిగారు. దళితులకు అన్యాయం జరుగు తోందని దళితుల వాటా కొరకు ప్రశ్నిం చడం ప్రశ్నించారు. సబ్‌కా వికాస్ అని చెబుతూ దళితుల అభివృద్ధి కోసం నిధులు కేటాయించినట్లు పంచవర్ష ప్రకటనలు చేసిందని అసలు బడ్జెట్‌లో ఆ నిధులు ఎక్కడ ఉన్నాయి అని అన్నారు. దళితుల అభివృద్ధి ఎక్కడ కనిపిస్తోందని మా హక్కైన వాటా ఎందుకు అందడం లేదని, భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 46 ప్రకారం ప్రభుత్వం దళితుల విద్యా, ఆర్థిక అభివృద్ధిని ప్రోత్సహించాలని అన్నారు. సామాజిక అన్యాయాల నుండి రక్షించాలి కానీ ఈ బడ్జెట్‌లో సంక్షేమ నిధుల కేటాయింపు కేవలం □ 1,65,000 కోట్లు ఉందని, ఇది మొత్తం బడ్జెట్‌లో కేవలం 3.25% మాత్రమే, కానీ దళితులు దేశ జనాభాలో 16% ఉన్నారని తగిన వాటా ఎందుకు ఇవ్వడం లేదని అన్నారు. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చెప్పినట్లు దళిత వ్యాపారులకు ప్రత్యేక పన్ను రాయితీలు, విద్యా, ఉపాధి అవకాశాల పెంపు, సాంకేతిక అభివృద్ధి, పరిశ్రమల విస్తరణ కోసం ప్రత్యేక ప్రోత్సాహకాలు అందించాలనీ డిమాండ్ చేశారు. కర్ణాటక, తెలంగాణలోని దళితలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని ఎస్సీ కాలనీల అభివృద్ధి, గృహ నిర్మాణం మెరుగుపరచాలని అన్నారు. తెలంగాణ దేశ %+ఞా%లో 36% కంటే ఎక్కువ వాటా ఇస్తుంటే, కేవలం 15% నిధులు మాత్రమే తిరిగి రావడం అన్యాయం అని కేంద్రాన్ని నిలదీశారు. కుంభ మేళాకి రైళ్లు కేటాయించినట్లుగా పెద్దపల్లి నుండి తిరుపతి, శబరిమలైకి ప్రత్యేక రైలు కల్పించాలని, పెద్దపల్లిలో %దీూా% కేంద్రం ఏర్పాటు చేయాలని, చెన్నూరులో టెక్స్‌టైల్ పార్కులు ఏర్పాటు చేయాలని, ఎన్‌టీపీసీ, సింగరేణి విస్తరణతో కొత్త ఉద్యోగాలు కల్పించాలని, ధర్మపురి మరియు రామగిరి దేవాలయాలను పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. దళితుల కోసం కోల్డ్ స్టోరేజ్, గిడ్డంగి సదుపాయాలు అందించాలని, పెద్దపల్లి, మంచిర్యాల లో రైల్వే స్టేషన్ అభివృద్ధి చేయాలని పెద్దపల్లికి తగిన నిధుల కేటాయింపులు జరగాలి అని డిమైండ్ చేశారు.

# ఏజెన్సీ ప్రాంత అభివృద్ధికి సహకరించండి

### బాణోత్ గజానంద్ నాయక్



**నార్నూర్ మార్చ్ 25(ప్రజా జ్యోతి )** వెనుకబడిన ఆదివాసీ ఏజెన్సీ ప్రాంతం అభివృద్ధికి సహకరించాలని సర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బాణోత్ గజానంద్ నాయక్ నార్నూర్ మండల ప్రజాప్రతినిధులతో కలిసి మండల పర్యటనకు వచ్చిన లినీతి అయోగ్ జాతీయ బృందం డైరెక్టర్ మృత్యుంజయ ఝా , డిప్యూటీ సెక్రెటరీ సుబోత్ కుమార్ కలెక్టర్ రాజర్షి షా , ఐటీడీఏ పివో ఖుష్బు గుప్తా గారు, సబ్ కలెక్టర్ యువరాజ్ మార్మట్ లి వినతిపత్రం అందజేశారు. నార్నూర్ మండల కేంద్రంలో డిగ్రీ కళాశాల, సాంఘిక సంక్షేమ మరియు మైనారిటీ జూనియర్ కళాశాలల ఏర్పాటు చేయాలనీ కోరారు. సాగునీటీ కోసం ఏంపల్లి, కొలాందరి ప్రాజెక్టులు నిర్మించాలన్నారు. సెంట్రల్ హెల్త్ సెంటర్ లో డాక్టర్లను నియమించి మెరుగైన వైద్య సేవలు అందించుటకు కృషి చేయాలనీ కోరారు. సానుకూలంగా స్పందించిన బృంద సభ్యులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. కార్యక్రమంలో జేఏసీ మాజీ చైర్మన్ ఉత్తం రాథోడ్,మాజీ జడ్పీటీసీ బ్రీజులాల్,మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ షేక్ దాదే అలీ,బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు జాదవ్ రెడ్డీ నాయక్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దేవ్ రావ్ లోఖండే,%ుూాజూ% ఇంచార్జ్ చైర్మన్ సురేష్ ఆడే, డైరెక్టర్ కాంతారావు దుర్గే,మాజీ ఎంపీటీసీలు కోలట్కర్ పరమేశ్వర్,హ్యూమన్ రైట్స్ ప్రెసిడెంట్ సుల్తాన్ ఖాన్, ఆటో యూనియన్ ప్రెసిడెంట్ ఫెరోజ్ ఖాన్,శివాజీ పటేల్, దుర్గే నారాయణ, షేక్ హుస్సేన్, షేక్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి కళ్యాణం





**గత 30 సంవత్సరాలుగా ఘనంగా మహోత్సవాలు**
**భవిష్యత్తు విషయాలను బోధించిన మహాయోగి గొప్ప కాలజ్ఞానం**
**మత సమైక్యత సఖ్యత చూపి చాటిన గొప్ప దర్శనికుడు**
**దూదేకుల సిద్ధప్పను శిష్యుడుగా స్వీకరించిన గొప్ప గురువు**
**యోగి హేతువాది సంఘసంస్కర్త**
**కనుల పండుగగా కళ్యాణం**
**గ్రామానికి చెందిన జక్కబాపు రెడ్డి అన్నదానం**
**ఆధ్యాత్మిక సేవలో తరిస్తున్న గ్రామ ప్రజలు**

**బోథ్, మార్చి 25 (ప్రజా జ్యోతి)** బోథ్ మండలంలోని దన్నూరు బి గ్రామంలో మంగళవారం శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. స్వామివారి కళ్యాణం అనంతరం గ్రామానికి చెందిన జక్క బాపురెడ్డి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీరబ్రహ్మం గారి భక్తులు ఆయన ప్రశస్థాని గురించి తెలిపారు. ముఖ్యంగా వారు తెలుపుతూ గత 30 సంవత్సరాల గా స్వామివారి కళ్యాణం నిర్వహిస్తూ మహోత్సవాలను ప్రతి ఏటా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శ్రీ మద్విరాట్ పోతులూరి వీర బ్రహ్మంగారు భవిష్యత్తు విషయాలను బోధించిన మహాయోగి గొప్ప కాల జ్ఞానని కొనియాడారు. మత సమైక్యత సఖ్యతను చూపిన గొప్ప దార్శనికుడని చెప్పారు. అలాగే దూదేకుల కులానికి చెందిన సిద్ధప్పను శిష్యుడుగా స్వీకరించి చరిత్రలో గొప్ప గురువుగా నేటికీ కొనియాడ బడుతున్నారని తెలియజేశారు. నిత్యం స్వామివారికి పూజా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ సంఘం, భక్తులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ కలప దుంగలు స్వాధీనం

**సిరికొండ మార్చి 25, (ప్రజా జ్యోతి** పక్కా సమాచారం మేరకు రేవంత్ చంద్ర ఐఎఫ్ఎస్ఎఫ్ డీ ఓ ఉట్నూర్ (ఎఫ్ డీ పీ టి ) అద్వర్యంలో కవ్వాల్ టైగర్ జోన్ సిరి చేల్మ రేంజ్ సిబ్బంది కలిసి గోపాల పూర్ అటవీ శి వారంలో సోమవారం రాత్రి అటవీ లో గస్తి చేస్తుండం గా మారుతీ గూడా గ్రామానికి చెం దిన ఎడ్ల బండ్లు ద్వారా అక్ర మంగా టేకు కలప తరలి స్తుం డంగా పట్టుకొని కేసు నమోదు చేసి టేకు కలపని, ఎడ్ల బండ్ల ను స్వాధీనం చేసుకొని ఇచ్చో డ ప్రభుత్వ కలప డిపో కి తర లించారు. ఎవరైనా అక్రమం గా కలప తరలించినా, స్మగ్లింగ్ చేసినా చట్ట రీత్యా కఠిన చర్య లు తీసుకుంటామని ఉట్నూర్ ఐ ఎఫ్ఎస్ ఎఫ్డీ ఓ రేవంత్ చం ద్ర తెలిపారు. ఈ దాడి లో సిరి చేల్మ రేంజ్ ఎఫ్ ఆర్ ఓ నాగవ త స్వామి, ఇంద్రవెల్లి ఎఫ్ ఆర్ ఓ సంతోష్, సిరికొండ డిప్యూటీ రేంజ్ అధికారి నరేష్, టాస్క్ ఫోర్స్ సిబ్బంది కవిత, వాయి పేట్ ఎఫ్ బి ఓ లు చంద్రారెడ్డి, సజన్ లాల్, శ్యాంసుందర్ టా స్క్ ఫోర్స్, అవినాష్, హీరాలాల్, విజయ్ కుమార్, సంతోష్, బేస్ క్యాంపు సిబ్బంది పాల్గొ న్నారు.




# కోమురం భీం కాలనీని మంత్రి సీతక్క సందర్శించాలి





**ఆదివాసులకు ఇండ్ల పట్టాలు ఇవ్వాలి**
**డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్**

**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 25, (ప్రజా జ్యోతి)** అదిలాబాద్ పట్టణంలో ని కో మురం భీమ్ కాలనీ ని జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క సంద ర్శించి ఇక్కడ నివసించే ఆది వాసులకు ఇళ్ల పట్టాలను మం జూరు చెసి ఇందిరమ్మ ఇళ్లను నిర్మించాలని దళిత బహుజన ఫ్రంట్( డిబిఎఫ్) జాతీయ కా ర్యదర్శి పి.శంకర్ డిమాండ్ చే శారు. ఇళ్ల స్థలాల కొసం పోరా టం చేస్తున్న అదివాసులకు మంగళవారం నాడు డిబిఎఫ్, వివిధ ప్రజా సంఘాలు మద్ద తు ప్రకటించాయి. ఆదివాసి హక్కుల పోరాట సమితి(తు డుం దెబ్బ) రాష్ట్ర వర్కింగ్ ప్రె సిడెంట్ గణేష్ గోడం అధ్యక్షత న జరిగిన సమావేశంలో డిబి ఎఫ్ నేత పి.శంకర్ మాట్లాడు తూ గత కొన్ని సంవత్సరాలు గా ఇళ్ల స్థలాల కొసం పోరాటం చేస్తున్నా ప్రభుత్వం స్పందించ కుండా నిర్లక్ష్యం వహించడం త గదన్నారు.పేదలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తున్నప్ప టికి అదివాసులకు ఎందుకు ఇ ళ్ల పట్టాలను మంజూరు చేయ డం లేదని ప్రశ్నించారు. ప్రభు త్వ భూములన్ని పేదలవేనని ఐఎఎస్ శంకరన్ సూక్తులను గుర్తు చేశారు. అదివాసి గుడిసె వాసులకు మిషన్ భగిరధ నీటి ని సరఫరా, విద్యుత్ నిలిపి వెసి నరకయాతనకు గురి చే స్తున్నారని పేర్కొన్నారు. అది వాసి తుడుం దెబ్బ రాష్ట్ర వ ర్కింగ్ కమిటీ అధ్యక్షుడు గణే ష్ గోడం మాట్లాడుతూ ఇళ్ల పట్టాల కోసం రాష్ట్ర పతి, ప్ర ధాన మంత్రి, ముఖ్యమంత్రి, గవర్నర్ లకు ఉత్తరాల ఉద్య మం చెపట్టమన్నారు. మంత్రి సీతక్క దృష్టి కి సైతం తీసుకె ళ్ళగా కాలనీని సందర్శిస్తానని హమి ఇవ్వగా ఆమె రాకుండా స్థానిక కాంగ్రెస్ నాయకులు అ డ్డుకొవడం తగదన్నారు. రియ ల్ ఎస్టేట్ వ్యాపారులకు స్థలా న్ని కట్టబెట్టెందుకు అన్ని పార్టి ల జిల్లా నేతలు కుట్ర చెస్తున్నా రన్నారు. ఈ సందర్భంగా కొ మురభీమ్ విగ్రహం ముందు ధర్నా నిర్వహించారు. ఈ కా ర్యక్రమం లో డిబిఎఫ్ రాష్ట్ర ఉ పాధ్యక్షుడు చుంచు రాజేందర్, డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన, వివిధ సంఘాలనాయ కులు వినొద్, అభిషెక్, వేణు, వికస్, ఉయిక ఇంద్ర, సోయం లలితా, ఆత్రం భుజంగరావు, ఆత్రం గణపతి, సలాం వరుణ్, వేద్మ ముకుంద్, వేట్టి మనోజ్, మహిళలు యువకులు తదిత రులు పెద్దయెత్తున పాల్గొన్నారు.



# బాధిత కుటుంబానికి అన్ని సహాయ సహకారాలు అందిస్తాం

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్**
**బాధిత కుటుంబానికి రూ 8 ల క్షల భద్రత చెక్కు అందజేత**
**ఎలాంటి సహాయానికైనా జిల్లా పోలీసు యంత్రాంగాన్ని సంప్ర దించండి**
**ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ఎలాంటి సమస్యలనై నా పరిష్కరిస్తానని హామీ**

**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 25, (ప్రజా జ్యోతి)** గత సంవత్సరం తంసి పోలీస్ స్టేషన్ నందు విధులు నిర్వర్తి స్తూ గుండెపోటుతో మరణించి న హెడ్ కానిస్టేబుల్ ఎం గంగ న్న కుటుంబానికి ప్రభుత్వ ప రంగా వచ్చే అన్ని సహాయ స హకారాలు సకాలంలో అంద జేయాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ సిబ్బందికి ఆదేశించారు. ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ గంగన్న భా ర్య ఎం ప్రమీలకు మంగళ వారం భద్రత నుండి వచ్చిన 8 లక్షల రూపాయల చెక్కును జిల్లా ఎస్పీ అందజేశారు. బాధి త కుటుంబానికి ఎలాంటి సహా య సహకారాలైన జిల్లా పోలీ స్ యంత్రాంగాన్ని సంప్రదించా లని, ఎల్లవేళలా అందుబాటు లో ఉంటూ సమస్యల పరిష్కా రానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆరోగ్యం కాపాడు కుంటూ కుటుంబ సభ్యులతో శేష జీవితాన్ని ఆనందంగా గడ పాలని ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఓ భక్త ప్రహ ల్లాద, సీసీ దుర్గం శ్రీనివాస్, సూ పరిండెంట్ గంగాధర్, ప్రెసిడెం ట్ పెంచాల వెంకటేశ్వర్లు, జై స్వాల్ కవిత పాల్గొన్నారు.



# అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తి అరెస్ట్

**రామకృష్ణాపూర్, మార్చి25 (ప్రజాజ్యోతి):** బాలిక పట్ల అసభ్యం గా ప్రవర్తించిన వ్యక్తిని రామకృష్ణాపూర్ పోలీసులు మంగళవారం అరెస్ట్ చేశారు. ఈ ఘటన రామకృష్ణాపూర్ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్ఐ జి రాజశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం పట్టణానికి చెందిన ఒక వ్యక్తి 10 సంవత్సరాల బాలికను నోరు మూసి ఇంట్లోకి తీసుకెళ్లి అసభ్యంగా ప్రవర్తించినాడని తెలిపారు. బాలిక తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు అట్టి వ్యక్తిపై పాక్సో కేసు నమోదు చేసుకొని రిమాండ్ కు తరలించి కోర్టులో మెజిస్ట్రేట్ ముందు హాజరు పరచడం జరిగిందని ఎస్ఐ ఒక ప్రకటనలో తెలిపారు. ఎవరైనా మహిళల పట్ల అమ్మాయిలు పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తే అట్టి వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ రాజశేఖర్ హెచ్చరించారు.



# చెరువుల్లో మట్టి దోపిడీ

**ప్రజాజ్యోతి మార్చి 25(చెన్నూరు)** చెరువులనే లక్ష్యంగా చేసుకొని కొందరు అక్రమార్కులు యదేశ్చగా మట్టి తవ్వకాలు చేపడుతూ సొమ్ము చేసుకుంటున్నారు. చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి తన నియోజకవర్గంలో అక్రమ దందాలకు తావు లేదని పేర్కొంటూ, అక్రమ దందాలపై అధికారులు కఠినంగా వ్యవహరించాలని ఆదేశించినప్పటికి పలువురు రెవెన్యూ అధికారుల సహకారంతో ఎమ్మెల్యే ఆదేశాలను సైతం తుంగలో తొక్కి చెన్నూర్ మండలం సోమన్ పల్లి గ్రామంలోని ఎర్ర చెరువులో తవ్వకాలు చేపట్టి మట్టి దందా నిర్వహిస్తున్నారు. సోమన్ పల్లి గ్రామంలోని అధికార పార్టీకి చెందిన వ్యక్తి అయినప్పటికీ ఎమ్మెల్యే ఆదేశాలను భేఖాతరు చేస్తూ రాత్రింబవళ్ళు తేడా లేకుండా చెరువుల్లో మట్టి తవ్వకాలు చేపట్టడం స్థానికంగా విమర్శలకు తావిస్తుంది. ఇప్పటికైనా ఎమ్మెల్యే వివేక్ ఆదేశానుసారం సంబంధిత అధికారులు స్పందించి అక్రమంగా మట్టి తవ్వకాలు చేపడుతున్న అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై ఇరిగేషన్ డీఈ వేణు ను వివరణ కోరగా, విచారణ జరిపి చెరువులో అక్రమంగా మట్టి తవ్వకాలు చేపట్టిన వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# నవోదయకు ముగ్గురు విద్యార్థుల ఎంపిక




**ఇచ్చోడ రూరల్ మార్చి 25, (ప్రజా జ్యోతి)** పిచ్చోడ మండల కేంద్రంలోని ఓ ప్రైవేటు పాఠశాలకు చెంది న ముగ్గురు విద్యార్థులు నవో దయ పాఠశాలకు ఎంపిక య్యారు. పిచ్చోడ మండల కేంద్రంలోని సన్ షైన్ ప్రైవేటు పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు ఇటీవల జరిగిన న వోదయ పరీక్షల్లో మంచి మా ర్కులు సాధించి ఆ పాఠ శాల లో చదవడానికి ఎంపికయ్యా రు. ఈ ముగ్గురు కూడా ఆరవ తరగతి లో చదవడానికి ఎంపి క య్యారు. పి. సిద్ధార్థ, పీ.గౌత మ్ కృష్ణ, సి హెచ్ పృథ్వీరాజ్ ముగ్గురు విద్యార్థులు నవోద యకు ఎంపికైనట్లు ఆ పాఠశా ల ప్రిన్సిపాల్ అర్గుల గణేష్ తెలిపారు.

# కొత్తగా ఎంటర్ ప్రైజెస్ స్థాపనపై హైదరాబాద్‌లో శిక్షణ

## బోథ్ ఐకెపి సీసీ కి అవకాశం





**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 25, (ప్రజా జ్యోతి)** అదిలాబాద్ జిల్లా బోథ్ మండ లం పట్నాపూర్ క్లస్టర్ ఐకెపి డిఆర్డి సీసీగా విధులు నిర్వహి స్తున్న ముదిగొండ గంగాధర్ కు కొత్త ఎంటర్ ప్రైజెస్ స్థాపన పై శిక్షణ ఇచ్చే అవకాశం లభిం చింది. గ్రామీణ ప్రాంతాల్లో కొ త్తగా స్వయం ఉపాధి కోసం ఎంటర్ ప్రైజెస్ ను గుర్తించే వి ధానం, స్థాపించే విధానం పై మాట్లాడడానికి ఎంటర్ప్రైజ్ టి ఓ టి లీడర్ మహమ్మద్ ఫయా జుద్దీన్ ఈ అవకాశం కల్పిం చారు. మంగళవారం కొత్త ఎంటర్ప్రైజ్ గుర్తించడం, స్థా పించడంలో భాగంగా గత రెం డు రోజుల నుంచి హైదరాబా దులోని జాతీయ సూక్ష్మ చిన్న మరియు మధ్యతరహా పరిశ్ర మల సంస్థ కార్యాలయంలో తె లంగాణ రాష్ట్రంలోని 26 జిల్లా లోని ప్రతి జిల్లా నుంచి ఒకరికి, ఇద్దరికీ చొప్పున ఏపీఎంలకు, సీసీలకు అవకాశం కల్పించా రు. కొత్త ఎంటర్ ప్రైజెస్ లను ఏ విధంగా గుర్తించాలి, ఏ వి ధంగా స్థాపించాలి అనే అంశం పై హైదరాబాదులో నిర్వహిస్తు న్న శిక్షణ కార్యక్రమంలో బోథ్ మండలంలోని పట్నాపూర్ క్లస్టర్ ల సీసీగా విధులు నిర్వ హిస్తున్న ఎం గంగాధర్ కు శిక్ష ణ ఇస్తున్న టి ఓ టి లీడర్ మ హమ్మద్ ఫయాజుద్దీన్ ముది గొండ గంగాధర్ కి అవకాశం కల్పించారు. నూతన ఎంటర్ ప్రైజెస్ పై శిక్షణకు హాజరైన ఏ పిఎం లకు, సీసీలకు వివరిం చాలని చెప్పడంతో. సీసీ గంగా ధర్ టెంట్ హౌస్ మ్యారేజ్ ఈ వెంట్ అనే అంశం ఎంపిక చేసుకొని ఆ ఎంటర్ప్రైజ్ పై ఆయనతో పాటు హాజరైన ఏ పీఎం సీసీలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ నూతన ఎంటర్ ప్రైజెస్ స్థాపించడానికి కావల సిన వసతులు, ముందుగా అక్కడ ఉన్న గ్రామాలలో నివ సిస్తున్న ప్రజలు ఈ ఎంటర్ప్రైజ్ పట్ల మగ్గుచూపుతారా లేరా, ఈ ఎంటర్ప్రైజ్ని స్థాపిస్తే దీన్ని ఏ విధంగా నడపాలి, ఏ విధం గా ప్రజల దగ్గరికి తీసుకెళ్లాలి, ఏ విధంగా సక్సెస్ చేయాలి, అ నే అంశాల ను వివరించారు. నూతన ఎంటర్ప్రైస్ స్థాపనపై నడపడంపై శిక్షకులకు మంచి అవగాహన కల్పించిన గంగా ధర్ ను టి వో టిం లీడర్ అభి నందించారు. ఈ శిక్షణా కార్యక్ర మంలో తెలంగాణ రాష్ట్రంలోని 26 జిల్లాల నుంచి ఏటీఎంలో సీసీలు తదితరులు పాల్గొన్నా రు.

# మాజీ సర్పంచ్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు





**బాసర మార్చి 25 (ప్రజా జ్యోతి)** బాసర మండల కేంద్రంలో మాజీ సర్పంచ్ లక్ష్మణరావు ఆధ్వర్యంలో సోమవారం ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. సాయంత్రం ఉపవాస దీక్ష విడిచే సమయంలో మాజీ సర్పంచ్ సుదర్శన్ రావు ఇంట్టి వద్ద ముస్లిం సోదరులకు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ఉపవాస దీక్ష విడిచారు. వీరికి ప్రత్యేకంగా విందు ఏర్పాటు చేశారు. మాజీ సర్పంచ్ లక్ష్మణరావు నర్సూరి కార్తీక్ రావు, రంజాన్ పండగను సామరస్యంగా జరుపుకుని అందరు కలసి కట్టుగా ఉండి గ్రామ అభివృద్ధి కి పాటు పడాలని పిలుపునిచ్చిన మాజీ సర్పంచ్ లక్ష్మణ్ రావ్. కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ వెంకటేష్ గౌడ్ మాజీ కో అప్షన్ సభ్యుడు సయ్యద్ అలీ, మాజీ మార్కెట్ కమిటీ సభ్యులు సుధాకర్ రావు, శ్యామ్ పటేల్ మల్కన్న యాదవ్ నర్సింగరావు కృష్ణారావు ముస్లిం సోదరులు పాల్గొన్నారు

# బొక్కలగూడలో ఘనంగా ఎస్సి వర్గీకరణ విజయోత్సవం

## మందకృష్ణ మాదిగ చిత్ర పటా నికి పాలాభిషేకం
## హాజరైన ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఆరెల్లి మల్లేష్ మాదిగ



**ఆదిలాబాద్ టౌన్ మార్చి 25, (ప్రజా జ్యోతి)** అదిలాబాద్ జిల్లా కేంద్రం లోని బొక్కల గూడా కాలనీలో మం గళవారం ఎమ్మార్పీఎస్ టౌన్ ఇన్చార్జి, మడిపల్లి మనోజ్ మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీ ఎస్ విజయోత్సవాలు ఘణం గా నిర్వహించారు. ఇందులో భాగంగా జెండా ఆవిష్కరణ చే సి, మందకృష్ణ మాదిగ చిత్రప టానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతి థిగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్య క్షుడు ఆరెల్లి మల్లేష్ మాదిగ హాజరయ్యారు. జెండా ఆవిష్క రణ అనంతరం విజయోత్సవ ర్యాలీ సభను ఉద్దేశించి ఆయ న మాట్లాడుతూ నిజమైన మా దిగల ఆత్మగౌరవానికి,ఉనికికి, అస్తిత్వానికి కంచుకోటగా నిలి చిన, వందల సంవత్సరాల చ రిత్ర కలిగిన ఈ బొక్కల గుడా కాలనీ ఒక ప్రత్యేకత కలిగి ఉం దని, ఎస్సీ వర్గీకరణ విజయో త్సవాలు కనుల పండుగగా ఏర్పాట్లు చేసిన ఇక్కడి ఎమ్మా ర్పీఎస్ మొదటి తరం ఉద్యమ నాయకత్వానికి, యువతకు మనసు పూర్తిగా జాతి పక్షాన ఉద్యమ అభినందనలు తెలి పారు. మూడు దశాబ్దాల పో రాటం విజయం సాధించాం అంటే అది కేవలం మంద కృష్ణ మాదిగ పటిష్టమైన పోరాట ఫ లితమే అని గర్వంగా చాటి చె బుతూ, అమరుల ప్రాణత్యా గం ఎస్సీ వర్గీకరణ వారికి అం కితం అన్నారు. 30 ఏళ్లుగా ఈ ఉద్యమంలో ఈ కేంద్రం నుండి ఎందరో ఉద్యమకారుల శ్రమ, కష్టం, త్యాగం ఎంతో ఉందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. వచ్చిన రిజర్వేషన్ అవకాశా లను మన జాతి బిడ్డలకు ఉ న్నత చదువులు చదివించేందు కు ప్రతి ఒక్కరూ ముందుకొచ్చి రాజకీయంగా సంక్షేమ రంగాల లో మనకు రావలసినటువంటి అవకాశాల మీద దృష్టి పెట్టి ప ద్మశ్రీ మందకృష్ణ మాదిగ అడు గుజాడల్లో నడుస్తూ ఇదే చైత న్యంతో,ఉత్సాహంతో ఉద్యమ స్ఫూర్తితో మరింత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జాతి, కుల పెద్ద లు అడ్డేల రాజలింగు మాదిగ, మహిళా తల్లులు, సీనియర్ నాయకులు, సందూరి వినయ్ సాగర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శులు, పసుల వే ణు కుమార్ మాదిగ, తరుడి శ్రీ ను మాదిగ, సందూరి కౌలాస్, స్వామి, రొడ్డ చిన్నయ్య, నడి కుంట ఇస్తారి, రొడ్డ రమేష్, ఎ ల్లయ్య, దావు సతీష్ ఈరగోళ్ల శ్రీహరి, కౌలాస్ భూమన్న, కడ దారపు నవీన్, సంగర్తి అడెల్లు, అశోక్, కొమ్ము కిరణ్, ప సుల ప్రవీణ్, రాకేష్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### ప్రజలను భయ భ్రాంతులకు గురిచేసేలా

# సోషల్ మీడియాలో పోస్ట్

### వ్యక్తిపై సుమోటో కేసు నమోదు

### ఆదిలాబాద్ ఒకటో పట్టణ పో లీస్ స్టేషన్ లో ఆమ్స్ ఆక్ట్ లో కేసు నమోదు

### ఆదిలాబాద్ ఒకటవ పట్టణ సీఐ బి సునీల్ కుమార్



**ఆదిలాబాద్ టౌన్ మార్చి 25, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని బంగారిగూడ కు సంబంధించి న సలీం ఖాన్ అనే వ్యక్తి సోష ల్ మీడియా అయిన ఇన్స్టాగ్రా మ్ లో తల్వార్ లతో ఒక పో స్టును పెట్టారు. దానిని ఆదిలా బాద్ ఒకటో పట్టణ సీఐ సునీ ల్ సుమోటోగా కేసు నమోదు చేశారు. బంగారిగూడకు సలీం ఖాన్ పై ఆమ్స్ ఆక్ట్ తో కేసు న మోదు చేసినట్లు తెలిపారు. ఇ దివరకే సలీం ఖాన్ అనే వ్యక్తి పలు ముఖ్యమైన కేసులలో నిందితుడుగా ఉన్న విషయా న్ని కూడా తెలిపారు. ప్రజలను భయభ్రాంతులకు గురి చేసేలా ఎలాంటి వీడియో లు అయినా సోషల్ మీడియాలో పోస్ట్ చేసి నట్లయితే వారిపై కఠిన చర్య లు తీసుకోబడతారని హెచ్చ రించారు. కత్తులతో కానీ త ల్వార్ లతో గాని, బొమ్మ తుపా కులతో కానీ ప్రజలను భయ భ్రాంతులకు గురి చేసేలా ఎ లాంటి వీడియోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన వారి పై చట్ట ప్రకారం ఆమ్స్ ఆక్టిలో కేసు నమోదు చేయడం జరు గుతుందని సిఐ తెలిపారు.



## బాసర నుండి మాహూర్‌కు జాతీయ రహదారి నిర్మాణం కోసం ప్రతిపాదన పంపండి

### అర్లీ బ్రిడ్జి నిర్మాణానికి నిధులు ఇవ్వండి

### శాసనసభలో ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్

**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 25, (ప్రజా జ్యోతి)** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని బాసర జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయం నుండి మహారాష్ట్రలోని మహెూర్ రే ణుకా మాత టెంపుల్ 70 కిలో మీటర్ల దూరంలో ఉంటుందని, జాతీయ రహదారి నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపా దన పంపాలని ఎమ్మెల్యే పవా ర్ రామారావు పటేల్ కోరారు. బాసర టు మహుర్ కు జాతీ య రహదారి కావాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి ని కలవ డం జరిగిందని, రాష్ట్ర ప్రభు త్వం ప్రతిపాదన పంపిస్తే తప్ప కుండా ఆమోదిస్తామని ఆయ న చెప్పారన్నారు. ఈ విష యంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పందించి, ప్రతిపా దన పంపిస్తే మా ప్రాంత ప్రజ లకు న్యాయం జరుగుతుంద న్నారు. అదేవిధంగా గత ప్రభు త్వ హాయంలో అర్లి బ్రిడ్జి నిర్మా ణానికి 56 కోట్ల నిధులు మం జూరు అయితే కాంగ్రెస్ ప్రభు త్వం వెనక్కి తీసుకుందని, తక్ష ణమే పథకం కింద ఈ బ్రిడ్జిని పూర్తి చేయాలన్నారు. ఆర్లే బ్రిడ్జి నిర్మాణం జరిగితే లోకేశ్వ రం, కుంటాల, బాసర, బైంసా తో పాటు అన్ని మండలాల ప్రజలకు రాకపోకలకు సౌక ర్యంగా ఉంటుందన్నారు. సమ స్య పరిష్కారానికి కృషి చేస్తా నని మంత్రి కోమటిరెడ్డి వెంక టరెడ్డి హామీ ఇచ్చారు.

# ఆలయ భూములు అన్యాక్రాంతమైతే ఊరుకోం

### శాసనసభలో ఎమ్మెల్యే రామా రావు పటేల్ లేవనెత్తిన అంశంపై స్పందించిన మంత్రి కొండా సురేఖ

**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 25, (ప్రజా జ్యోతి)** రాష్ట్రవ్యాప్తంగా దేవాలయాల కు సంబంధించిన కోట్లాది రూ పాయల విలువైన భూములు కబ్జా కోరల్లో చిక్కుకున్నాయని ముథోల్ ఎమ్మెల్యే పవర్ రా మారావు పటేల్ గళం విప్ప డంతో దేవాదాయ శాఖ మం త్రి కొండా సురేఖ శాసనసభలో జవాబిచ్చారు.పూర్తి వివరాలు ఎమ్మెల్యే రామారావు పటేల్ మాకు అందిస్తే సమగ్ర విచార ణ జరుపుతామన్నారు. దేవా దాయ శాఖ భూములను కబ్జా చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని వీ టిపై పూర్తిస్థాయి విచారణ ప్రా రంభమవుతుందని, బాధ్యుల పై చర్యలు తీసుకుంటామన్నా రు. అదేవిధంగా గిరిజన రైతు లు ఫారెస్ట్ అధికారులతో ఇ బ్బందులు పడుతున్న విష యాన్ని పటేల్ అసెంబ్లీ దృష్టికి తీసుకురాగా, రెవెన్యూ ఫారెస్ట్ అధికారులు కలిసి సమస్యను పరిష్కరించేలా పాటు పడతా నన్నారు. ఫారెస్ట్ అడవుల్లో బీ టీ రోడ్ల విషయమై క్లియరెన్స్ ఇచ్చేలా చర్యలు చేపడతాన న్నారు.



# ఆంగ్ల భాషపై ప్రావీణ్యాన్ని పెంచుకోవాలి





### ఐ.టి.డి.ఎ. ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్త

**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 25, (ప్రజా జ్యోతి)** ఆంగ్ల భాష పై విద్యార్థులు ప్రా విణ్యాన్ని పెంచుకొని, భవిష్య త్తును తీర్చిదిద్దు కోవాలని ఐ. టి డి ఎ ప్రాజెక్ట్ అధికారి కు ష్బూ గుప్త సూచించారు. మం గళవారం ఉట్నూర్ పి. ఎం ఆ ర్ సి. సమావేశ మందిరంలో స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన యువతీ యువ కుల సమావేశాన్ని ఆమె ప్రారం భించారు.అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె ప్ర సంగించారు. ఉపాధ్యాయులు ఆంగ్ల భాషను పెంపొందిం చేం దుకు "బోస్' సంస్థ చేస్తున్న కృ షి ఆదర్శ నీయమన్నారు. ఆశ్ర మ పాఠశాలల్లో విద్యార్థులు, ఉపాధ్యాయు లకు సంస్థ అం దిస్తున్న సేవలు సత్ఫలితాలి స్తున్నాయని చెప్పారు. వేస వి సెలవుల్లో ను విద్యార్థులకు వి విద అంశాల్లో శిక్షణ శిబిరాల ను ఏర్పాటు చేస్తామని వివ రించారు. వచ్చే విద్యా సంవ త్సరం నుంచి ఆంగ్లంలో ప్రావీ ణ్యం పెంపొందించేందుకు సం స్థతో కలిపి మరిన్ని కార్యక్రమా లు ఏర్పాటు చెస్తామని పేర్కొ న్నారు. ఎ.సి.ఎం.జ జగన్ మా ట్లాడుతూ విద్యార్థి తలరాతను మార్చేది ఉపాధ్యా యుడని, శిక్షణ అంశాలను పిల్లలకు అం దేలా చూడాలని సూచించారు. అనంతరం విద్యార్థులు, ఉ పా ధ్యాయులు ప్రదర్శించిన సాం స్కృతిక, ఆంగ్ల నాటికలు ఆక ట్టుకున్నాయి. ఇందులో ప్రతిభ నబరిచినవారికి ప్రశం షా పత్రా లు, జ్ఞాపికలు అందజేశారు.ఈ సమావేశం లో ఎ సి.ఎం.ఒ.లు పుర్కఉదవ్, రాథోడ్ శివాజీ, క్రీడల అదికారి కె. పార్థసారథి, దేవరావు, భోష్ సంస్థ నిర్వా హకులు రోమిల, నిక్షిత తది త రులు పాల్గొన్నారు.